## ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్



హైదరాబాద్, ప్రతిజ్ఞ పత్రిక: భారత్ ఫ్యూచర్‌సిటీలో పలు అభివృద్ధి పనుల కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డీజీపీ సీవీ ఆనంద్, సీపీ తరుణ్‌జోషి ఇతర అధికారులు పాల్గొన్నారు. కాసేపట్లో యంగ్? ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించనున్నారు. అనంతరం డిసెంబరు 7 నుంచి 9 తేదీల్లో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్' ఏర్పాట్లను సీఎం పరిశీలించనున్నారు.


# ప్రతిజ్ఞ

ప్రజాహితం - మా అభిమతం

తెలుగు దిన పత్రిక





PUBLISHED FROM హైదరాబాద్, కరీంనగర్, గుంటూరు, వరంగల్, విజయవాడ, రాజమండ్రి ఎడిటర్ : మోదుగు వేణు మంగళవారం 20 సెప్టెంబర్2026


# గిరిజన బాలుర పోస్ట్ మెట్రిక్ హాస్టల్ నిర్మాణానికి మంత్రి పొంగులేటి శంకుస్థాపన



ప్రతిజ్ఞ అక్టోబర్ 19

ఏదులాపురం:లి మున్సిపాలిటీ పరిధిలోని టీఎన్జీవోస్ కాలనీ (22వ వార్డు)లో రూ. 2.5 కోట్లతో నిర్మించే గిరిజన సంక్షేమ శాఖ బాలుర పోస్ట్ మెట్రిక్ హాస్టల్ భవన నిర్మాణానికి.. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం రాత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర.టీఎస్ తో కలిసి మాట్లాడుతూ.. త్వరలోనే బాలికల హాస్టల్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి మన ప్రజా ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని అన్నారు. అనంతరం... ముత్తగూడెం గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాల మండపం వద్ద అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ.. దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో.. ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం



ప్రతిజ్ఞ అక్టోబర్ 19

చివరి లబ్ధిదారుడి వరకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ.. ఇదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఆర్థిక ఇబ్బందులెదురైనా సంక్షేమ పథకాల అమలు ఆగదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరంతరాయంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పాలేరు నియోజకవర్గం కూసుమంచిలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీకి శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన శీనన్న

ఖమ్మం: తెలంగాణలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని, చివరి అర్హుడైన లబ్ధిదారుడికి కూడా న్యాయం జరిగే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.దసరా పండుగను పురస్కరించుకొని తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో సోమవారం కూసుమంచి మండలానికి చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నిజం చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఆకర్షణీయమైన ప్రకటనలు, ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టిన గత ప్రభుత్వాల తరహాలో కాకుండా, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ విధానమని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారంలిరాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేయడంతో పాటు, హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. నగరంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులు సైతం ప్రారంభించామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు తండాల్లో నివసించే అర్హులైన పేద కుటుంబాలకు కూడా విడతలవారీగా ఇళ్లు మంజూరు చేస్తున్నామని వివరించారు.

ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.30 లక్షల నుంచి 2.40 లక్షల వరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఆర్థికపరమైన సవాళ్లు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేయబోదని మంత్రి స్పష్టం చేశారు. మూడో, నాలుగో విడతల్లోనూ అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఎన్ని విడతలు అవసరమైనా పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు.

పక్షపాతం లేకుండా పారదర్శకతకు పెద్ద పీట

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక, మంజూరులో ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. పేదరికమే ప్రామాణికంగా అర్హులను గుర్తించి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చివరి వ్యక్తి వరకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం

ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా వంటి పథకాల ద్వారా పేదలు, రైతులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, కూసుమంచి మండల ఎంపీడీవో జశ్వంత్ కుమార్, తహసీల్దార్ సైదులు, హౌసింగ్ డీఈ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# ఎండ వెలుతురు, పౌష్టికాహారం, ఆటపాటలే పిల్లల ఎముకలకు బలం

హైదరాబాద్, ప్రతిజ్ఞ పత్రిక: పిల్లల్లో ఎముకలు దృఢంగా ఎదగాలంటే తగినంత సూర్యరశ్మి, పౌష్టికాహారం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం ఎంతో అవసరం. నేటి డిజిటల్ యుగంలో పిల్లలు మొబైల్ ఫోన్లు, ట్యాబ్లెట్లు, టీవీలతో ఎక్కువ సమయం గడుపుతూ ఆరుబయట ఆటలకు దూరమవుతున్నారని, దీనివల్ల వారి శారీరక ఎదుగుదలపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రపంచ బాలల ఎముకల ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన అలవాట్ల ప్రాధాన్యాన్ని కిమ్స్ హాస్పిటల్స్? కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డా.రోషన్ కుమార్ జైస్వాల్ వివరించారు.

ఎముకల బలానికి విటమిన్-డి కీలకంపిల్లల ఎముకలు, దంతాలు దృఢంగా ఉండటానికి విటమిన్-డి కీలక పాత్ర పోషిస్తుంది. శరీరం ఆహారం నుంచి కాల్షియంను గ్రహించడానికి ఇది సహాయపడుతుంది. విటమిన్-డి లోపం తీవ్రమైతే ఎముకలు బలహీనపడటం, మృదువుగా మారటం, ఎదుగుదలలో సమస్యలు తలెత్తడం వంటి పరిణామాలు చోటుచేసుకోవచ్చు. చిన్నారుల్లో రికెట్స్ అనే వ్యాధి వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. ఎముకలు, కీళ్ల నొప్పులు, కండరాల బలహీనత, ఎదుగుదల మందగించడం, శారీరక కార్యకలాపాల్లో త్వరగా అలసిపోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. అయితే ఇవి ఇతర సమస్యల వల్ల కూడా రావచ్చని, వైద్యపరీక్షల ద్వారా అసలు కారణాన్ని గుర్తించాలని సూచించారు.

డా.రోషన్ కుమార్ జైస్వాల్, కిమ్స్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్ ఎండలో కొంతసేపు.. మైదానంలో మరికొంతసేపుసూర్యరశ్మి తగిలినప్పుడు చర్మంలో సహజంగా విటమిన్-డి తయారవుతుంది. అయితే చర్మం రంగు, కాలం, సూర్యరశ్మి తీవ్రత, దుస్తులు తదితర అంశాల ఆధారంగా ఇది మారుతుంది. అందువల్ల పిల్లలకు ఎంతసేపు ఎండ తగలాలనే విషయంలో ఒకే సమయ పరిమితిని అందరికీ వర్తింపజేయలేము. ఎండలో చర్మం కాలిపోయేంతసేపు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు."పిల్లలను ప్రతిరోజూ కొంతసేపు ఆరుబయట ఆడుకునేలా ప్రోత్సహించాలి. పరుగు పందాలు, సైక్లింగ్, బంతి ఆటలు, వయసుకు తగిన క్రీడల్లో పాల్గొనడం వల్ల




ఎముకలు, కండరాలు బలపడటంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుంది. ఆటలు పిల్లల్లో చురుకుదనాన్నిపెంచి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడతాయి" - డా.రోషన్ కుమార్ జైస్వాల్, కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్, కిమ్స్ఆహారంలోనూ పోషకాలు ఉండాలిఎముకల ఆరోగ్యానికి సూర్యరశ్మితో పాటు సమతుల ఆహారం కూడా అవసరం. పాలు, పెరుగు, జున్ను వంటి కాల్షియం అధికంగా ఉండే పదార్థాలను పిల్లలకు అందించాలి. గుడ్లు, కొవ్వు అధికంగా ఉండే చేపల్లో విటమిన్-డి లభిస్తుంది. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఆకుకూరలు, పప్పుధాన్యాలు, గింజలు కూడా పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడతాయి. విటమిన్-డి, కాల్షియం అదనంగా కలిపిన పాలు, ఇతర ఆహార పదార్థాలు కూడా తీసుకోవచ్చు. శాకాహారం మాత్రమే తీసుకునే పిల్లల్లో విటమిన్-డి, కాల్షియం తగిన మోతాదులో అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలి. వైద్యుల సలహా లేకుండా విటమిన్-డి మందులు లేదా సప్లిమెంట్లను అధిక మోతాదులో ఇవ్వకూడదు.లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

పిల్లల్లో ఎముకలు లేదా కీళ్ల నొప్పులు ఎక్కువకాలం కొనసాగడం, కండరాల బలహీనత, తరచూ అలసిపోవడం, ఎదుగుదలలో ఆలస్యం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి. అవసరాన్ని బట్టి వైద్యులు పరీక్షలు నిర్వహించి, విటమిన్-డి లోపం ఉందో లేదో నిర్ధారిస్తారు. ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా సమస్యలు తీవ్రం కాకుండా నివారించవచ్చు.తల్లిదండ్రులదే కీలక బాధ్యత

పిల్లలకు చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లు నేర్పించాలి. మొబైల్ ఫోన్లు, టీవీల ముందు గడిపే అనవసర సమయాన్ని తగ్గించి, ఆరుబయట ఆటలకు ప్రాధాన్యమివ్వాలి. పౌష్టికాహారం, తగిన నిద్ర, క్రమబద్ధమైన శారీరక శ్రమకు ప్రోత్సాహం అందించాలి. బాల్యంలోనే ఎముకలు దృఢంగా ఎదిగితే భవిష్యత్తులో మెరుగైన ఎముకలు, కండరాల ఆరోగ్యానికి పునాది పడుతుంది. "మంచి ఆహారం.. సంతోషంగా ఆటలు.. దృఢమైన ఎముకలు" అనే సందేశంతో పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

రక్తనాళం చీలిపోయినా శస్త్రచికిత్స లేకుండానే స్టెంట్ - కిమ్స్? ఆసుపత్రిలో అరుదైన ఘనత

మానసిక సమస్యలతో బాధపడేవారి 'మాటలకు ప్రాధాన్యత ఇవ్వాలి' : డా.చరణ్ తేజ కొగంటి

# దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలి మాజీ ఎంపీ నామ



ప్రతిజ్ఞ అక్టోబర్ 19

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రజల జీవితాల్లో నూతనోత్సాహాన్ని నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ పర్వదినం మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలలో విశిష్ట స్థానం కలిగి ఉందని నామ పేర్కొన్నారు. దసరా రోజు శుభసూచకంగా పాలపిట్టను దర్శించడం, శమీ వృక్షానికి పూజ చేయడం, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించి వారి ఆశీర్వాదం తీసుకోవడం వంటి సంప్రదాయాలను గుర్తు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనలో ప్రత్యేక గుర్తింపు లభించిందని నామ పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచులు అత్యంత వైభవంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు రాష్ట్ర పండుగగా ప్రాధాన్యం కల్పించడంతో పాటు, పండుగ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ

**రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ**

చేయడం నాటి ప్రభుత్వానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఉన్న గౌరవాన్ని చాటిందని తెలిపారు. బతుకమ్మ, దసరా వంటి పండుగలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలియజేశారు. తెలంగాణలో ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన అలాయ్ బలాయ్ వంటి కార్యక్రమాలు ప్రజల మధ్య పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందిస్తూ సామాజిక సమరస్యాన్ని బలోపేతం చేస్తాయని నామ తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరుకున్నారు. రైతులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి సాధించాలని నామ కోరుకున్నారు.

# ప్రజాదివాస్‌లో బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ప్రతిజ్ఞ అక్టోబర్ 19

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే (ప్రజావాణి) కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పలువురు బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు, భార్యభర్తల సమస్యలపై వచ్చిన పలువురు బాధితులు తమ ఫిర్యాదులను పోలీస్ కమిషనర్‌కు అందజేశారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చట్టపరిధిలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు.ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక వివాదాలు, భూ తగాదాల విషయంలో ఫిర్యాదుల స్వభావాన్ని బట్టి చట్టప్రకారం స్పందించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.

ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలని, ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకతతో పాటు బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.



# సద్దుల బతుకమ్మ సంబరాల్లో మహిళలతో మమేకమైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్. బానోత్ చంద్రావతి.

ఖమ్మం బ్యూరో అక్టోబర్ 19 (ప్రతిజ్ఞ పత్రిక)

ఖమ్మం జిల్లా: సద్దుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఏన్కూరు మండలంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం, వైరా మున్సిపాలిటీ 15వ వార్డు, దిద్దుపూడి, ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, బుర్హాన్‌పురం, చెరువు బజార్ తదితర ప్రాంతాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ ముగింపు వేడుకల్లో వైరా మాజీ ఎమ్మెల్యే డా. బి. చంద్రావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలతో ఆత్మీయంగా మమేకమై, వారితో కలిసి బతుకమ్మ ఆడి పండుగ సంబరాల్లో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు మహిళల ఐక్యతకు, ఆత్మీయ అనుబంధాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను స్మరించుకుంటూ మహిళలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.





# దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ప్రతిజ్ఞ అక్టోబర్ 19

దసరా పండుగను పురస్కరించుకొని ప్రజలకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శు భాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజుల బతుకమ్మ సంబురాలతోపాటు దేవీ శరన్నవరాత్రుల దుర్గమ్మ పూజల పర్వదినాలకు కొనసాగింపుగా విజయ దశమిగా జరుపుకునే దసరా పండుగకు తెలంగాణ ప్రజా జీవనంలో ప్రత్యేక స్థానం ఉన్నదని చెప్పారు. కార్యదీక్షులను అపజయాల నుంచి విజయాల దిశగా నడిపిస్తూ, ఏనాటికైనా ధర్మానిదే అసలు విజయం అనే స్ఫూర్తిని దసరా పండుగ మనకు అందిస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో బతుకమ్మతోపాటు విజయ దశమి స్ఫూర్తి ఇమిడి ఉన్నదని, అదే స్ఫూర్తితో బీఆర్ఎస్ పాలనలో ప్రజలను విజయాల దిశగా నడిపించామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాలు ఓటమి నుంచి గెలుపు దిశగా పయనించాలని ఆకాంక్షిస్తూ నిత్య శుభాలతో ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా దీవించాలని దుర్గామాతను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రార్థించారు.



# మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ రవి ప్రకాష్ జన్మదిన వేడుకలు...





ఖమ్మం బ్యూరో అక్టోబర్ 19. (ప్రతిజ్ఞ పత్రిక)

ఖమ్మం నగరం: శ్రీ భవ్య హాస్పిటల్ అధినేత డాక్టర్ రవి ప్రకాష్ జన్మదిన వేడుకలు మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఆధ్వర్యంలో మయూరి సెంటర్ గల తన హాస్పిటల్ ఆవరణంలో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా డాక్టర్ రవి ప్రకాష్ రిప్రజెంటేటివ్స్ ల నడుమ కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు ఫలాలు పంపిణీ చేశారు. అనంతరం రాజకీయ ప్రముఖులు స్థానిక ప్రజా ప్రతినిధులు పురస్కరించి పుష్పగుచ్చం అందించి డాక్టర్ రవి ప్రకాష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవిప్రకాష్ మాట్లాడుతూ ప్రజల వైద్యమే తన లక్ష్యం అంటూ ఎంతోమంది పేద ప్రజలకు అతి తక్కువ ధరలో హాస్పిటల్ లో చికిత్స ప్రారంభించాను అదేవిధంగా శ్రీ భవ్య హాస్పిటల్ తరఫున ఫ్రీ క్యాంపులు పెట్టి పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే తన లక్ష్యం అంటూ రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను చేపడ తానని ఆయన ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో గుండ్ల సురేష్, గుండ్ల రవిబాబు, గుండ్ల ఆదిత్య, సందీప్, ఉపేందర్, మొదలగు వారు పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

# జేఎన్‌టీయూలో అద్భుతం




హైదరాబాద్, ప్రతిజ్ఞ పత్రిక: సాధారణంగా హైదరాబాద్? నగరంలో ఎక్కడ చూసినా భూగర్భ జలాలు అడుగంటిపోతుంటాయి. వేసవి వచ్చిందంటే చాలు ట్యాంకర్ల కోసం ఎదురుచూపులు తప్పవు. కానీ జేఎన్‌టీయూ క్యాంపస్‌లో మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నం. ఇక్కడ ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు ఎంత ఉన్నా భూగర్భ జలాలు మాత్రం సమృద్ధిగా ఉంటున్నాయి. ఇందుకు కారణం ఆ వర్సిటీ అనుసరిస్తున్న వినూత్న వర్షపు నీటి సంరక్షణ విధానమే. వర్షపు నీటి నిల్వకు రివర్స్? బోర్ల ఏర్పాటుప్రకృతి ప్రసాదించిన ప్రతి చుక్కనూ ఒడిసిపట్టి భూమిలోకి పంపాలనే ఉద్దేశంతో జేఎన్‌టీయూ జలవనరుల శాఖ ఈ బృహత్తర ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా క్యాంపస్ ప్రాంగణంలో వినూత్న రీతిలో రివర్స్ బోర్లను ఏర్పాటు చేశారు. వర్షపు నీటిని నిల్వ చేయడానికి ఏకంగా 11 ప్రాంతాల్లో 15 అడుగుల పొడవు, 5 అడుగుల వెడల్పు, 10 అడుగుల లోతు ఉండే భారీ నీటి తొట్టెలను నిర్మించారు. రివర్స్? బోర్లతో భూమిలోకి నీరు పంపే సాంకేతిక విధానం క్షణాల్లో వాన నీరు వెళ్లేలా సాంకేతిక ఏర్పాట్లుఈ తొట్టెలలోకి చేరిన వర్షపు నీరు ఎలాంటి వృథా లేకుండా, కేవలం క్షణాల వ్యవధిలో భూమి 200 అడుగుల లోతుకు వెళ్లేలా పకడ్బందీ సాంకేతిక ఏర్పాట్లు చేశారు. గురుత్వాకర్షణ శక్తి కారణంగా ఈ బావుల్లోకి ప్రవేశించిన నీరు వేగంగా భూమిలోకి ఇంకుతుంది. అలా రూ. 40 లక్షల వ్యయంతో మొత్తం 24 చోట్ల ఈ బోర్?వెల్స్‌ను ఏర్పాటు చేశారు.ప్రతి ఏడాది సుమారు 8 కోట్ల లీటర్ల నీరు భూమిలోకిఈ అద్భుతమైన విధానం ద్వారా జేఎన్‌టీయూ క్యాంపస్‌లో ప్రతి సంవత్సరం సుమారు 8 కోట్ల లీటర్ల వర్షపు నీరు భూగర్భంలోకి చేరుతోంది. ఫలితంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నీటి మట్టాలు పడిపోతున్నా, క్యాంపస్‌లో మాత్రం జలకళ తప్పకుండా ఉంది. ఇక్కడ వేసవిలో సైతం భూగర్భ జలమట్టం కేవలం 15 నుంచి 20 మీటర్ల లోతులోనే ఉంటోందని, శీతాకాలంలో ఇది 10 మీటర్ల కంటే తక్కువగా నమోదవుతోందని జలవనరుల శాఖ ప్రొఫెసర్ ఎం.వి.ఎస్. గిరిధర్ తెలిపారు. దీనివల్ల క్యాంపస్‌కు బయటి నుంచి తాగునీటి ట్యాంకర్లను తెప్పించుకోవాల్సిన అవసరమే లేకుండా పోయిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రకృతిని రక్షించుకుంటూ, నీటిని వృథా చేయకుండా జేఎన్‌టీయూ చూపుతున్న ఈ చొరవ

# కాంగ్రెస్ పార్టీ ఏడవ డివిజన్ అధ్యక్షురాలిగా కర్లపూడి భద్రకాళీ

(ప్రతిజ్ఞ) ఖమ్మం అక్టోబర్ 19

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నియామక పత్రం అందజేత

ఏదోలాపురం: ఏదోలాపురం మున్సిపాలిటీ ఏడవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా కర్లపూడి భద్రకాళి నియమితులయ్యారు. రెవెన్యూ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా భద్రకాళి మాట్లాడుతూ, తనకు ఈ బాధ్యత అప్పగించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, డివిజన్ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తానని పేర్కొన్నారు.



# జిలుగుమాడులోదేవీ నవరాత్రి ఉత్సవాలు కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదానం



- అన్నదానం ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం
- చైర్ పర్సన్ ని శాలువాతో సన్మానించిన యన్నం రజిని
- అతిథిగా టౌన్ సిఐ డి రమేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు

## మున్సిపల్ చైర్ పర్సన్ సన్మానించిన యన్నం రజిని దేవి నవరాత్రుల ఉత్సవాల కమిటీ సభ్యులు

**మధిర రిపోర్టర్ లిక్కి అక్టోబర్ 19(ప్రతిజ్ఞ పత్రిక)**
మధిర : మున్సిపల్ పరిధిలో జిలుగుమాడు గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం మాట్లాడుతూలోక కల్యాణం కోసం జగన్మాత ఆశీస్సులు మెండుగా ఉండాలని సమాజంలో సుఖశాంతులు వెల్లివిరియాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం ఆకాంక్షించారుదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామరాశి కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారి మండపాన్ని సోమవారం ఆమె దర్శించుకున్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి లోకమంతా ఆ తల్లి చల్లని దీవెనలు అందాలని ప్రార్థించారు అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మధిర టౌన్ సిఐ డి.రమేష్ తో కలిసి చైర్ పర్సన్ సుజాత రామనాథం ప్రారంభించారు సందర్భంగా చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథం మాట్లాడుతూచెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకుంటాం ఇలాంటి పండుగలు మనలో దైవచింతనను పెంపొందించడంతో పాటు తోటివారి పట్ల సేవాభావాన్నిసోదరభావాన్ని మరింత బలపరుస్తాయి అని పేర్కొన్నారు సనాతన సంప్రదాయంలో అన్నదానం అత్యంత శ్రేష్ఠమైనదని ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం సాక్షాత్తు అన్నపూర్ణాదేవిని పూజించడంతో సమానమని ఆమె కొనియాడారు ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు కమిటీ సభ్యులకు అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురంశెట్టి కిషోర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కర్నాటి రామారావు కృష్ణ ప్రసాద్ కౌన్సిలర్లు శ్రీపాలిశెట్టి వెంకట్రావుబెజ్జం రాజు కాంగ్రెస్ నాయకులు దోర్నాల వెంకట రవి తిరువిదుల రమేష్ నాగ మురళి కమిటీ సభ్యులు మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు





అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ అతిథిగా టౌన్ డి రమేష్ సిఐ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకున్న మధిర కాంగ్రెస్ సీనియర్ నాయకులు



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**మధిర రిపోర్టర్ లిక్కి అక్టోబర్ 19(ప్రతిజ్ఞ పత్రిక)**
మధిర: మున్సిపల్ పరిధిలో జిలుగుమాడు గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా అమ్మవారు మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు ఉదయం నుంచే మండపం వద్ద భక్తులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ కుంకుమ పూజ చండీ హోమం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు
తొమ్మిదో రోజును పురస్కరించుకొని గ్రామ రాశి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా ఏర్పాటు చేశారు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు
మహా అన్నదాన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధిర పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామ రాశి ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు
కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోమాటి నవీన్ రెడ్డి ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లాడి గోపాలరావు, 16వ డివిజన్ అధ్యక్షులు మైలవరపు చక్రి

- గ్రామ రాశి కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదానం
- అతిథులుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తలుపులు వెంకటేశ్వర్లు
- నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోమాటి నవీన్ రెడ్డి
- ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లాడి గోపాలరావు కాంగ్రెస్ నాయకులు తిరువేదుల రమేష్ దోర్నాల వెంకట రవి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నకరికంటి గోవిందు దోర్నాల మురళి తిరువేదుల రమేష్ దోర్నాల రవి గుర్రాల శ్రీనివాస్ రెడ్డి గ్రామ రాశి ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకుడు కర్లపూడి వాసు నెలకొల్పిన దుర్గామాత అమ్మవారు ఉత్సవాల్లో భాగంగా అన్నదానం



శ్రీ దుర్గా మాత అమ్మవారిని నెలకొల్పిన కాంగ్రెస్ నాయకుడు కర్లపూడి వాసు

**మధిర రిపోర్టర్ లిక్కి అక్టోబర్ 19(ప్రతిజ్ఞ పత్రిక)**
మధిర: పట్టణం నందు
అంబేద్కర్ సెంటర్ రోడ్డు లోని వసధా అపార్ట్మెంట్ లో కాంగ్రెస్ నాయకుడు కర్లపూడి వాసు నెలకొల్పిన
శ్రీ దుర్గా మాత అమ్మవారిని మధిర మున్సిపాలిటీ ఛైర్మన్ సామినేని సుజాత రామనాథం
బజారులో కర్లపూడి వాసు అమ్మవారిని నెలకొల్పి భక్తులందరూ శరన్నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవటం సంతోషకరమని దుర్గా అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు అందరిపై వుండాలని ఆకాంక్షించారుఅనంతరం వాసు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఛైర్మన్ సుజాత ప్రారంభించారు కార్యక్రమంలో కాంగ్రెస్

- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం

నాయకులు సామినేని రామనాథం మిరియాల రమణగుప్తా చెరుకూరు నాగార్జున తెలుగుదేశం పార్టీ నాయకులు వేమూరి సునీల్ చెరుకూరి కృష్ణారావు వ్యాపారవేత్త మందడపు శ్రీనివాసరావు బోనాల శంకరాచారి తదితరులు పాల్గొన్నారు



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం

# ‘మహిళా రిజర్వేషన్ బిల్లుకు సహకరించండి’




**న్యూఢిల్లీ, ప్రతిజ్ఞ పత్రిక:** మహిళా రిజర్వేషన్ బిల్లుకు, డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రతిపాదనలకు సంబంధించి ప్రతిపక్షాలతో ఇప్పటికే చర్చలకు ప్రయత్నించామని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఈ నేపథ్యంలో మరోసారి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ చేస్తున్న డిమాండ్‌పై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. కీలక చట్టాల ఆమోదానికి అడ్డంకులు సృష్టించకుండా, నిర్మాణాత్మక సహకారం అందించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేను కోరారు. డీలిమిటేషన్‌కు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో చర్చకు తీసుకురాకముందే ప్రతిపాదనలపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ఖర్గే అక్టోబర్ 16న ప్రధాని నరేంద్ర మోదీకి నాలుగోసారి లేఖ రాశారు. దీనికి సమాధానంగా ఖర్గేకు సోమవారం రోజు రిజిజు లేఖ రాశారు.ఖర్గే, రాహుల్‌తో చర్చలకు ప్రయత్నించాం!
ప్రతిపక్షాలతో సంప్రదింపులు జరిపేందుకు ప్రభుత్వం నిరంతరం ప్రయత్నించిందని రిజిజు తన లేఖలో స్పష్టం చేశారు. ఈ ఏడాది మార్చి 16, మార్చి 26, ఏప్రిల్ 12 తేదీల్లో ఖర్గేకు లేఖలు రాసి, బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఖర్గేతో వ్యక్తిగతంగా కూడా ఈ అంశంపై చర్చించినట్లు రిజిజు లేఖలో వివరించారు. వర్షాకాల పార్లమెంట్ సమావేశాల సమయంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతోనూ వ్యక్తిగతంగా తాను సమావేశమై బిల్లుకు సహకారం కోరినట్లు వెల్లడించారు. అయితే పలుమార్లు తాము విజ్ఞప్తి చేసినప్పటికీ చర్చల కోసం కాంగ్రెస్ తేదీలను ఖరారు చేయలేదని ఆయన ఆరోపించారు. దీంతో ప్రభుత్వం ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధులతో కూడా సంప్రదింపులు జరిపిందని తెలిపారు.
సంప్రదింపులు జరిపిన పార్టీలివే!డీలిమిటేషన్ బిల్లుపై ఏకాభిప్రాయం కోసం సాధించేందుకు పలు పార్టీలతో ఇప్పటికే చర్చలు నిర్వహించినట్లు రిజిజు పేర్కొన్నారు. తాము చర్చలు జరిపిన వారిలో డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీ (ప్రా), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (రా=జ్రూ), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (చీజ్రూ), శివసేన (ఖదీు), ఎంఐఎం (ూ×వీ×వీ), బిజూ జనతాదళ్ (బీజీఱ) ప్రతినిధులు ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే పలు ప్రతిపక్ష పార్టీలతో చర్చలకు ప్రయత్నించినప్పటికీ, అఖిలపక్ష సమావేశం కోసం మళ్లీ కాంగ్రెస్ డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ‘ఇప్పటికే జరిగిన సంప్రదింపులను పరిగణనలోకి తీసుకోకుండా అదే డిమాండ్‌ను పునరావృతం చేయడం కంటే, ప్రతిపక్షాల నుంచి బిల్లుకు నిర్మాణాత్మక సహకారం అవసరం’ అని రిజిజు తన లేఖలో పేర్కొన్నారు. జాతీయ ప్రాధాన్యం ఉన్న అంశాలపై ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల భాగస్వామ్యాన్ని గౌరవిస్తుందని, పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడి ఉందని తెలిపారు.పార్లమెంట్‌ను ప్రోరోగ్ చేయకపోవడంపై వివరణ
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్ట్ 13న నిరవధికంగా వాయిదా పడినా ఇప్పటివరకు సభను అధికారికంగా ప్రోరోగ్ (సెషన్ అధికారికంగా ముగించడం) చేయలేదని ఖర్గే లేఖలో అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపైనా స్పందించిన రిజిజు- సభను నిరవధికంగా వాయిదా వేసిన తర్వాత ఎంత వ్యవధిలో ప్రోరోగ్ చేయాలనే దానిపై రాజ్యాంగం నిర్దిష్ట గడువును విధించలేదని స్పష్టం చేశారు. గతంలోనూ పార్లమెంట్ సభలు ఎక్కువ కాలం ప్రోరోగ్ కాకుండా ఉన్న సందర్భాలు ఉన్నాయని వివరించారు.డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల సంగతేంటి?
ప్రతిపాదిత డీలిమిటేషన్ బిల్లు ద్వారా ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్యను 850 వరకు పెంచాలని కేంద్రం భావిస్తోంది. జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన అవసరం అని, దాని ద్వారానే లోక్‌సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయొచ్చని అధికార ఎన్డీఏ కూటమి వాదిస్తోంది. అందుకే మహిళా బిల్లు కోసం ముందుగా డీలిమిటేషన్ బిల్లు ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఈ రెండింటికీ లింక్ పెట్టింది. ప్రభుత్వ నిర్ణయానికి భిన్నంగా కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష ఇండియా కూటమి వైఖరి మరోలా ఉంది. ప్రస్తుతం ఉన్న 543 మంది సభ్యుల లోక్‌సభలోనే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తోంది. మహిళా రిజర్వేషన్లను డీలిమిటేషన్‌తో లింక్ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ప్రతిపాదిత బిల్లుల ఆమోద ప్రక్రియలో అడ్డంకులు ఎదురవుతున్నాయి. దీని కేంద్రంగా కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య రాజకీయ విభేదాలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ప్రతిపక్షాలతో అర్థవంతమైన చర్చలకు సిద్ధంగా ఉందని రిజిజు తన లేఖలో పునరుద్ఘాటించారు. భవిష్యత్తులో తీసుకురానున్న కీలక చట్టాలకు అడ్డంకులు సృష్టించకుండా కాంగ్రెస్ నిర్మాణాత్మక పాత్ర పోషిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

ా×= సృష్టించిన గందరగోళాన్ని ఎన్నికల సంఘమే పరిష్కరించాలి : కాంగ్రెస్

31 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు- అత్యాచార బాధితురాలికి హైకోర్టు అనుమతి

# నౌకాదళంలో ఆధునిక సాంకేతిక విప్లవం

**న్యూఢిల్లీ, ప్రతిజ్ఞ పత్రిక:** సముద్ర భద్రత విషయంలో రోజురోజుకూ ముంచుకొస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి భారత నేవీ సరికొత్త సాంకేతికతల అభివృద్ధిపై దృష్టి సారిస్తోంది. గగనతలం, సముద్రం, నీటి అడుగున సైనిక కార్యకలాపాలతో పాటు ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ (ూ×), క్వాంటమ్ టెక్నాలజీ వంటి రంగాల్లో సామర్థ్యాల్ని పెంచుకుంటోంది. ఈ మేరకు భారత నౌకాదళాన్ని అన్ని రంగాల్లో అత్యాధునిక శక్తులు కలిగిన మల్టీ డొమైన్ నెట్‌వర్క్ ఫోర్స్‌గా మార్చడమే లక్ష్యమని ఇండియన్ నేవీ వైస్ చీఫ్ వైస్ అడ్మిరల్ అజయ్ కొచ్చర్ తెలిపారు. సోమవారం రోజు దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. నేవీ ఫోర్స్‌లో కొత్త సాంకేతికల్ని అందిపుచ్చుకోవడమే కాకుండా, వాటిని సైనిక కార్యకలాపాల్లో ఉపయోగపడేలా మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.కొంత కాలంగా అంతర్జాతీయంగా కొనసాగుతున్న యుద్ధాలు, సంఘర్షణలు సైనిక కార్యకలాపాల్లో సాంకేతికత ప్రాధాన్యాన్ని మరోసారి గుర్తుచేశాయని కొచ్చర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఆటోమేటెడ్ సిస్టమ్స్ (స్వయంచాలక వ్యవస్థలు), కృత్రిమ మేధ వంటి సాంకేతికతలను యుద్ధ కార్యకలాపాల్లో వినియోగించుకోవాల్సిన అవసరం పెరుగుతోందని వివరించారు. అందుకే భవిష్యత్ అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని కౌంటర్- ఖూూ (అన్‌మ్యాన్డ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్) సామర్థ్యాలు, క్వాంటమ్ టెక్నాలజీ వినియోగంపైనా నేవీ దృష్టి సారిస్తోందని తెలిపారు.‘ఇటీవలి అంతర్జాతీయ ఘర్షణలు, వివాదాలు యుద్ధ తంత్రంలో రావాల్సిన మార్పుల్ని స్పష్టంగా ఎత్తిచూపాయి. అటానమస్ సిస్టమ్స్, ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్, కౌంటర్ యూఏఎస్ (డ్రోన్ నిరోధక వ్యవస్థలు) ఇంకా రాబోయే రోజుల్లో క్వాంటమ్ టెక్నాలజీ వినియోగం అత్యంత కీలకం కానున్నాయి. ఈ మార్పులన్నింటిపై నావికా దళం పూర్తి అవగాహనతో, సిద్ధంగా ఉంది. నేవీని శక్తిమంతమైన మల్టీ- డొమైన్ నెట్‌వర్క్ ఫోర్స్‌గా మార్చేందుకు ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీ వంటి అత్యాధునిక సాంకేతికతల్ని వేగంగా అందిపుచ్చుకుంటున్నాం’-- అజయ్ కొచ్చార్, నౌకాదళ వైస్ చీఫ్ వైస్ అడ్మిరల్
క్వాంటమ్ టెక్నాలజీ రంగం భవిష్యత్తులో మరింత ప్రాధాన్యం సంతరించుకోనున్న రంగం అని, దాని అభివృద్ధిని నేవీ నిశితంగా పరిశీలిస్తోందని కొచ్చర్ చెప్పారు. కొత్త టెక్నాలజీలను పరిశీలించడం, వాటిని సైనిక అవసరాలకు అనుగుణంగా మార్చుకోవడం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇక్కడ నేవీలో క్వాంటమ్ టెక్నాలజీ అంటే సముద్ర రక్షణ వ్యవస్థను, నౌకాదళ యుద్ధ సామర్థ్యాల్ని మరింత పటిష్టం చేయడానికి క్వాంటమ్ మెకానిక్స్ సూత్రాల ఆధారంగా పనిచేసే అధునాతన సాంకేతికతలను ఉపయోగించడం అని చెబుతున్నారు.పశ్చిమాసియా సంక్షోభంపై నేవీ అప్రమత్తం
పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం, భారత సముద్ర ప్రయోజనాల పరిరక్షణలో నేవీ పాత్రపై అడిగిన ప్రశ్నకు కొచ్చర్ స్పందించారు. ప్రస్తుత సంక్షోభాలు తమను ఆలోచనల పరంగా మార్చాయని, అదే విధంగా నౌకల మోహరింపు పరంగానూ మరింతగా నిమగ్నం చేశాయని తెలిపారు. ఇటీవలి కాలంలో ప్రాంతీయ ఘర్షణల ప్రభావం కీలక సముద్ర మార్గాలపై పడుతున్న నేపథ్యంలో భారత నౌకాయాన ప్రయోజనాల్ని కాపాడేందుకు నేవీ చర్యలు చేపడుతోంది. వాణిజ్య నౌకల సురక్షిత ప్రయాణం, సముద్ర మార్గాల్లో భద్రత వంటి అంశాలు ఇందులో ముఖ్యమైనవిగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగానే ఇండియన్ నేవీ చేపట్టిన ఆపరేషన్ ఊర్జా సురక్షను కొచ్చర్ ప్రస్తావించారు.